ఆర్.సి.నెం.స్పెషల్/డి.సి.యి.బి/2016

జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయము

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా తేది 19.08.2016

# సర్క్యులరు

## సంగ్రహణాత్మక మూల్యంకనం-1 – నిర్వహణ – నిబంధనలు

1. సంగ్రహణాత్మక మూల్యంకనము ప్రశ్నాపత్రములు ప్రాధమిక పాఠశాలలకు స్కూల్ కాంప్లెక్స్ ద్వారా, ప్రాధమికోన్నత పాఠశాలల 6,7 తరగతులకు మరియు ఉన్నత పాఠశాలల ప్రశ్నాపత్రములు సంబంధిత మండల విద్యాశాఖాధికారుల ద్వారా సరఫరా చేయబడును (నెల్లూరు మండలమునకు మినహాయింపు).
2. ప్రాధమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలకు 21.09.2016 నుండి 28.09.2016 తేది వరకు మరియు ప్రాధమిక పాఠశాలలకు తేది24.09.2016 నుండి యస్.ఎ – 1 పరీక్షలు నిర్వహించబడును.
3. జిల్లాలోని అన్ని మేనేజిమెంట్ల విద్యాసంస్థలు యస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు వారు సిద్ధం చేసిన డి.సి.ఇ.బి.,నెల్లూరు ద్వారా సరఫరా చేసిన ప్రశ్నాపత్రములు మాత్రమే ఉపయోగించవలెను. యస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాదు వారు నిర్దేశించిన టైం టేబులు, టైమింగ్స్ ఖచ్చితంగా పాటించవలెను.
4. అన్ని తరగతులకు, అన్ని సబ్జెక్ట్ లకు **సెప్టెంబర్ 2016** వరకు ఉన్న సిలబస్ లో ప్రశ్నాపత్రములు సిద్ధం చేయబడినవి. ఏదైనా ఒక చాప్టరు సెప్టెంబర్ మరియు అక్టోబర్ నెలలకు కేటాయించబడివున్న సందర్భంలో మాత్రమే ఆ చాప్టరు ప్రశ్నాపత్రము నుండి మినహాయింపబడినది.
5. 9,10 తరగతులకు సంగ్రహణాత్మక మూల్యాంకనం-1 నుండే హిందీ సబ్జెక్ట్ తప్ప అన్ని సబ్జెక్ట్ లకు రెండు పేపర్లు 40 మార్కులు చొప్పున ప్రశ్నా పత్రములు ఉంటాయి. హిందికి 80 మార్కులకు ఒకే ప్రశ్నాపత్రం వుంటుంది.
6. పేపరు – 1 మరియు పేపరు – 2 సిలబసు, పాఠ్యపుస్తకము విషయసూచిక చివరలో సూచించబడినవిధంగా విద్యార్థులకు తెలియజేయవలెను.
7. జవాబు పత్రముల సైజు అందరు విద్యార్థులకు ఒకే విధముగా ఉండునట్లు చూడవలెను. అన్ని సబ్జెక్టులకు పార్ట్-ఎ తో పాటు పార్ట్-బి ను కూడా అందరు విద్యార్థులకు ఒకేసారి అందజేయవలెను.
8. ప్రశ్నాపత్రము చదివి అర్థం చేసుకొనుటకు మొదటి 15 నిమిషములు కేటాయించవలెను. ఆ తరువాత మాత్రమే పరీక్ష వ్రాయుటకు అనుమతించవలెను.
9. మార్కులు అంతర్జాలములో అప్ లోడు చేయుటకు మరియు రీ-వాలిడేషన్ స్పెషల్ టీం సభ్యులు 5% పరిశీలన చేయునపుడు సౌకర్యముగా ఉండుటకు పార్టు-బి ప్రశ్నా పత్రము, జవాబు పత్రము పైన ఉండునట్లుగా జతచేయవలెను. సామర్థ్యాల వారీగా మార్కులు పార్ట్-బి లోని పట్టిక నందు నమోదు చేయవలెను. అదేవిధంగా వెబ్ సైట్ నందు అప్ లోడు చేయవలెను.
10. జి.ఓ.యం.యస్ నెం.105 తేది 20.09.2016 ప్రకారం 6,7 తరగతులకు సమగ్ర మూల్యాంకనము-1,2,3 యొక్క జవాబు పత్రములు మరియు 8,9,10 తరగతుల సమగ్ర మూల్యాంకనము-1,2 యొక్క జవాబు పత్రములు పాఠశాల స్థాయిలోనే మూల్యాంకనము చేయవలెను. 8,9 తరగతుల సమగ్ర మూల్యాంకనము-3 మాత్రము ఇతర మండల ఉపాధ్యాయులచే మూల్యాంకనము చేయడం జరుగుతుంది.
11. పై నిబంధనలు, తమ పరిదిలోని పాఠశాలలు అమలుచేయునట్లుగా సంబందిత కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు మరియు ఉప విద్యాశాఖాధికారులు ఎప్పటికప్పుడు తగు సూచనలిస్తూ పర్యవేక్షణ చేయవలసినదిగా ఆదేశించడమైనది.
12. నిభందనలు పాటించని విద్యా సంస్థల పై శాఖాపరమైన చర్యలు తీసుకోనబడునని తెలియజేయదమైనది.

జిల్లా విద్యాశాఖాధికారి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా